ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 15.05.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల మలి దశల ప్రచారం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.
2. తెలంగాణలో జరిగిన 17 లోక్ సభ స్థానాలు, కంటోన్మెంట్ శాసనసభ ఉప ఎన్నికల పోలింగ్ లో సగటున 66.3 శాతం ఓటింగ్ నమోదయిందని ఎన్నికల కమీషన్ పేర్కొంది.
3. సింగపూర్ ఉప నాయకుడు లారెన్స్ వాంగ్ ఆ దేశ నాల్గవ ప్రధానమంత్రిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.
4. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, మొదలైన వాయువ్య ప్రాంతాల్లో రేపటి నుంచి ఈనెల 18 వరకు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**REV. PM-MAHA CAMPAIGN**

లోక్ సభ ఎన్నికల ఐదు, ఆరు, ఏడు దశల ప్రచారం తీవ్రస్థాయిలో జరుగుతున్నది. ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. గిరిజనులు అధికంగా ఉన్న దిందోరి జిల్లాలో మోదీ బిజెపి అభ్యర్థి, కేంద్ర మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ తరుపున జరిగే ర్యాలీలో పాల్గొంటారు. కళ్యాణ్ లోక్ సభ నియోజకవర్గంలో మహరాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే కుమారుడు, రెండు సార్లు ఎంపి శ్రీకాంత్ షిండే తరుపున మోదీ ప్రచారం చేస్తారు. ముంబైలో ఈ సాయంత్రం ఆయన రోడ్ షో లో పాల్గొంటారు.

**NSD**

**ODISHA-AMIT SHAH RALLY**

ఒడిస్సాలో లోక్ సభ, శాసనసభ ఎన్నికల తదుపరి దశ ప్రచారం వేడెక్కుతున్నది. కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి తమ తమ పార్టీల అభ్యర్థుల తరుపున ఈరోజు రాష్ట్రంలోని పలు చోట్ల ఎన్నికల సభల్లోనూ, రోడ్ షో ల్లోను పాల్గొననున్నారు. అమిత్ షా ఆస్కా కందమల్ నియోజకవర్గాల్లో ఉన్న నోరద, బౌధ్ లలో ప్రచారం చేస్తారు. ఈ సాయంత్రం కటక్ లో రోడ్ షో లో పాల్గొంటారు. రాహుల్ గాంధి బోలంగిర్ లో బైక్ ర్యాలీలో పాల్గొనడంతో పాటు ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు.

**NSD**

**DELHI ELECTION CAMPAIGNING:**

దేశ రాజధాని ఢిల్లీలో 7 లోక్ సభ స్థానాలకు ప్రచారంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది . అన్ని పార్టీల కీలక నాయకులు ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహించి ఓట్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , బిజెపి నాయకుడు శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న కమలానగర్ ప్రాంతంలో బిజెపి అభ్యర్థి మనోజ్ తివారి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించగా , అస్సాం ముఖ్యమంత్రి హేమంత విశ్వ శర్మ లక్ష్మీ నగర్ ప్రాంతంలో తూర్పు ఢిల్లీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి హర్ష మల్హోత్రా తరఫున ప్రచారం నిర్వహించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ పశ్చిమ ఢిల్లీ లోక్సభ స్థానంలో తమ పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం చేశారు . కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కన్నయ్య కుమార్ గోకుల్పురి గంగా విహార్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు.

NSD

**SINGAPORE-NEW PM**

సింగపూర్ ఉప నాయకుడు లారెన్స్ వాంగ్ ఆ దేశ నాల్గవ ప్రధానమంత్రిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 51 సంవత్సరాల వయస్సు ఉన్న ఈయన అమెరికాలో ఆర్థికవేత్తగా ఎదిగారు. రెండు దశాబ్దాల పాటు ప్రధానమంత్రిగా సేవలందించి వైదొలిగిన 72 ఏళ్ల లీ సీన్ లూంగ్ స్థానంలో కొత్త ప్రధాని కానున్నారు. లీ రాజీనామాతో సింగపూర్ లో ఆయన తండ్రి

కాలం నుంచి వస్తున్న కుటుంబ పాలన ముగిసినట్లైంది. కొత్త ప్రధాని కానున్న వాంగ్ పరిపాలనాధికారి వృత్తి నుంచి రాజకీయ నాయకుడిగా మారారు. 60 లక్షల మంది జనాభా ఉన్న సింగపూర్ లో  కోవిడ్  – 19 విపత్తు నుంచి కాపాడేందుకు తన వంతు కృషి చేశారు. 1965లో స్వాతంత్ర్యం పొందిన సింగపూర్ కు ఇప్పటి వరకు ముగ్గురే ప్రధానమంత్రులుగా పనిచేశారు. అందరూ అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీకి చెందిన వారే

**NSD**

**AIIMS – MOU**

వైద్య పరిశోధనా, ఆవిష్కరణ, వైద్య విద్యా రంగంలో పరస్పరం సహకరించుకునేందుకు ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ - ఎయిమ్స్ యూనివర్శిటి బోల్టన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వర్చువల్ గా జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ సంస్థల అధిపతులు ఒప్పందంపై సంతకాలు చేశారు. సంస్థల సిబ్బంది, విద్యార్థుల పరస్పర బదిలీ, వైద్య విద్యా పరమైన సదస్సులు, ఉమ్మడి డిగ్రీలు, మొదలైన అంశాల్లో పరస్పర సహకారం కొనసాగుతుంది. ఇది ఒక మైలురాయి వంటి ఒప్పందమని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శ్రీనివాస్ చెప్పారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటు, అనుభవాన్ని పంచుకోవడానికి ఉభయ సంస్థలకు ఈ ఒప్పందం దోహదపడుతుందని తెలిపారు.

**NSD**

**NOBEL LAUREATE-ALICE MUNRO**

ప్రముఖ కెనెడియన్ రచయిత్రీ, నోబెల్ బహుమతి గ్రహీత అలిస్ మన్రో 92వ ఏట ఒంటారియాలో స్వగృహంలో కన్నుమూశారు. 60 ఏళ్లకు పైగా ఆమె కథా రచయిత్రీగా కృషి సాగించారు. ప్రధానంగా గ్రామీణ కెనడా జీవనం ఇతివృత్తంతో రచనలు చేశారు. భావాల రిత్యా ఆమెను రష్యా రచయిత ఆంటన్ చెకోవ్ తో పోల్చేవారు. 2013లో మన్రోకు సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించింది. ఆమెను సమాకాలీన కథా రచనలో అత్యున్నత రచయిత్రి అని నోబెల్ కమిటీ అభివర్ణించింది. 13 కథా సంపుటాలను, ఒక నవలను వెలువరించారు.

**NSD**

**TELANGANA-VOTER TURNOUT**

తెలంగాణలో జరిగిన 17 లోక్ సభ స్థానాలు, కంటోన్మెంట్ శాసనసభ ఉప ఎన్నికల పోలింగ్ లో సగటున 66.3 శాతం ఓటింగ్ నమోదయింది. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ తెలిపారు. తెలంగాణలో మొత్తం 3 కోట్ల 32 లక్షల మంది ఓటర్లుండగా, ఈ ఎన్నికల్లో 2 కోట్ల 20 లక్షల 24 వేల 806 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. 2019 ఎన్నికలతో పోలిస్తే 3 శాతం ఓటింగ్ పెరిగినట్టు ఆయన చెప్పారు. భువనగిరిలో అత్యధికంగా 76.78 శాతం, హైదరాబాద్ లోక్ సభ స్థానంలో అత్యల్పంగా 48.48 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు.

**NSD**

**ED-AAP CO-ACCUSED**

ఢిల్లీ మద్య విధాన కుంభకోణంలో ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేరుస్తున్నట్లు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో సహా ముగ్గురు ముఖ్య నాయకులు జైల్లో ఉన్నారు. ఒక కేసులో ఒక రాజకీయ పార్టీని నిందితురాలిగా చేయటం ఇదే మొట్టమొదటిసారి. ఆప్ నాయకుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ అభ్యర్థనపై విచారణ సందర్భంగా ఈడి న్యాయస్థానానికి ఈ విషయం తెలిపింది. ఈ కేసులో అనుబంధ నేరారోపణ పత్రం దాఖలు చేయనున్నట్లు తెలుపుతూ... అందులో ఆమ్ ఆద్మీ పార్టీని చేర్చనున్నట్లు పేర్కొంది.

**NSD**

**REV. IMD - WEATHER**

రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, మొదలైన వాయువ్య ప్రాంతాల్లో రేపటి నుంచి ఈనెల 18 వరకు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మహారాష్ట్ర, గోవా లో ఈరోజు గుజరాత్ లో రేపటి వరకు ఉక్కపోతతో పాటు, వడగాల్పులు వీయవచ్చునని తెలిపింది. మహరాష్ట్ర, మధ్యప్రదేశ్లో, చత్తీస్ గడ్, ఒడిస్సా, గుజరాత్ లలో అక్కడక్కడా ఈరోజు

ఉరములు, మెరుపులతో కూడిన ఒక మాదిరి వర్షం లేదా జల్లులు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో వచ్చే ఆరు రోజుల పాటు ఇటువంటి వాతావరణమే ఉంటుందని పేర్కొంది.

**NSD**

**MHA-FRAUD:**

పోలింగ్ సిబ్బంది, ప్రభుత్వాధికారులమని చెప్పి, మోసాలు చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రజలను హెచ్చరించింది. పోలీస్ , సిబిఐ, నార్కోటిక్స్ శాఖ, భారత రిజర్వ్బ్యాంక్, ఈడి మొదలైన సంస్థల అధఇకారులమని చెప్పి సైబర్ నేరస్తులు బెదిరించడం, డబ్బు గుంజడం, బ్లాక్ మెయిల్ మొదలైనవి చేస్తున్నారని, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో భారీ సంఖ్యలో ఫిర్యాదులు అందాయని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. కొన్నిసార్లు అమాయక ప్రజలను డిజిటల్ అరెస్టు చేశామని చెప్పి , తమ డిమాండ్లు నెరవేరేంత వరకు నేరస్తులు వారిని స్కైప్ లేదా ఇతర వీడియోకాన్ఫరెన్స్ వేదికలపైన కదలకుండా బంధీలుగా వుంచుతున్నారని తెలుస్తోంది. ఈ నేరస్తులు పోలీస్ స్టేషన్లు , ప్రభుత్వ కార్యాలయాల మాదిరి సెట్టింగ్ లో యూనిఫామ్ లు ధరించి , బాధితులను నమ్మిస్తున్నారని, అనేక మంది అటువంటి నేరస్తులకు పెద్ద సంఖ్యలో డబ్బు ముట్టచెప్పారని ప్రకటనలో వివరించారు.

NSD

**MANIKA BATRA- RANKING**

మన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మానికా బాత్రా ప్రపంచ మహిళల సింగిల్స్ లో 25 లోపు ర్యాంకింగ్ సాధించారు.

**NSD**

**SHUKLA/SK FSP-I 15.05.2024**

**REV. PM-MAHA CAMPAIGN**

Campaigning for the fifth, sixth and seventh phases of Lok Sabha elections has intensified. Prime Minister and senior BJP leader Narendra Modi will campaign in Maharashtra today. Mr Modi will address election rallies in Dindori and Kalyan. He will also hold a roadshow in Mumbai this evening. More from our correspondent:

**(V/C : C PRARTHNA)**

***Prime Minister and senior Bharatiya Janata Party leader Narendra Modi will address a campaign rally in the tribal dominated Dindori district of Maharashtra. In Dindori, Prime Minister will be canvassing in favour of Union Minister and BJP candidate Dr. Bharati Pravin Pawar who is contesting against NCP(SP) candidate Bhaskar Bhagare. Later he will address a rally in Kalyan Lok Sabha constituency where chief minister Eknath Shinde's son and two term MP Shrikant Shinde is contesting. In the evening, Shri Modi will hold a roadshow in Mumbai. Chief minister Eknath Shinde, deputy CMs Devendra Fadnavis and Ajit Pawar and city BJP chief Ashish Shelar will accompany him in the roadshow. It is likely that Shri Modi will hold another rally in Mumbai on Friday. Prarthna, Akashvani News, Mumbai***

**<><>C PRARTHNA/MUMBAI/MAIL/0740**

**SHUKLA/SK FSP-I 15.05.2024**

**ODISHA-AMIT SHAH RALLY**

In Odisha, the electioneering is heating up for the upcoming phases of Lok Sabha and Assembly elections. Union Home Minister and senior BJP leader Amit Shah and senior Congress leader Rahul Gandhi are scheduled to address a number of poll rallies and roadshows in support of their respective party candidates in the state today. Mr Shah will hold a roadshow at Cuttack this evening after addressing public meetings at Sorada under the Aska Lok Sabha seat and Boudh under Kandhamal parliamentary constituency, while Rahul Gandhi will join a bike rally and address an election rally at Bolangir. Aska and Kandhamal parliamentary constituencies and 14 assembly segments coming under their purview will go for vote in the fifth phase on 20th of this month, while Cuttack parliamentary seat and seven assembly seats coming under it will go to the polls on 25th of this month in the sixth phase. Odisha is going for simultaneous Lok Sabha and Assembly polls this time.

**<><>Prakash Dash/Bhubaneswar/Mail/0752**

**DELHI ELECTION CAMPAIGNING:**

Political fevour has intensified in the seven Lok Sabha seats of Delhi with key political figures holding Rallies, Public Meetings and Road Shows to woo the voters. Yesterday, BJP's leader and former Chief Minister of Madhya Pradesh, Shivraj Singh Chauhan held a public meeting in Kamla Nagar area in favor of BJP's candidate Manoj Tiwari who is contesting from North-East Delhi constituency. While, Assam Chief Minister and BJP's leader Hemanta Biswa Sarma addressed a public meeting in Laxmi Nagar area in favor of Harsh Malhotra from East-Delhi parliament constituency. On the other side, senior Aam Aadmi Party leader and Rajya Sabha MP, Sanjay Singh addressed a public meeting in favor of Party's candidate Mahabal Mishra from the West Delhi Lok Sabha seat. Aam Aadmi Party's candidate from New Delhi Lok Sabha seat, Somnath Bharti held a public meeting in Karol Bagh area. Meanwhile, Congress candidate from the North East Delhi seat Kanhaiya Kumar held padyatra in Gokulpuri and Ganga Vihar areas. Congress' candidate from Chandni Chowk Lok Sabha seat, Jai Prakash Aggarwal held a padyatra in Wazirpur JJ Colony. The voting will take place on 25th May in Delhi.

**SHUKLA FSP-I 15.05.2024**

**AIIMS - MOU**

AIIMS New Delhi has signed a Memorandum of Understanding (MoU) with University of Bolton Institute of Medicine to collaborate in the field of medical research, innovation and education. The medical institute said in a release that the MoU was signed through a virtual event by executives from both institutions. It added that the partnership will encompass various initiatives such as staff and student exchange, educational conferences and collaborative degree programmes. Hailing the deal as a milestone, Director of AIIMS, Professor M. Srinivas said that this will help the institutes to address global challenges and share expertise with the world.

**<><>ADARSH/0812**

**SHUKLA/LAXMI FSP-I 15.05.2024**

**TELANGANA-VOTER TURNOUT**

In Telangana, a total 66.3 per cent voters cast their vote in all 17 Lok Sabha constituencies and a bye election of Secunderabad Cantonment Assembly segment in the incident-free polling. Revealing the details, Chief Electoral Officer Vikas Raj informed that a total of 2 crore 20 lakh 24

thousand 806 voters out of over 3 crore 32 lakh electors have participated in voting, which is 66.3 per cent of the total electorate. Out of them, over 2 lakh 10 thousand voters exercised their franchise in Voter Facilitation Centers, Postal Voting Centres and through Home Voting. The 65.67 per cent votes polled at Polling Stations is almost 3 per cent higher compared to the voting of the 2019 elections. Meanwhile, the highest voting polled was at Bhongir at 76.78 per cent while the lowest of 48.48 per cent recorded at Hyderabad Lok Sabha constituency. The CEO, has said the intensive efforts put in by election machinery has resulted in higher voter turnout.

**<>M. S. Lakshmi, Hyderabad, MAIL, 0700 hrs.**

**SHUKLA FSP-I 15.05.2024**

**ED-AAP CO-ACCUSED**

The Enforcement Directorate has informed the Delhi High Court that the Aam Aadmi Party will be made co-accused in the alleged liquor policy scam. The case has seen three of its key leaders - including party chief and Delhi Chief Minister Arvind Kejriwal land behind bars. This will be the first time a political party will be made an accused in a case.

The probe agency told the court, which was hearing the bail plea of AAP leader and former Delhi Deputy Chief Minister Manish Sisodia, that a supplementary chargesheet will be filed in the case and the party will be named in it.

The Enforcement Directorate is probing the money laundering angle of the alleged scam and the move comes just days after the Supreme Court granted Mr Kejriwal interim bail to campaign in the Lok Sabha elections.

In October last year, the question of making the AAP an accused was raised by the Supreme Court, which had asked why the political party was not being named if it had - as per the ED's claims - benefited from the alleged kickbacks in the liquor police case.

Under the excise policy, introduced in November 2021, the Delhi government withdrew from retail sale of liquor and allowed private licensees to run stores. In July 2022, Delhi Chief Secretary Naresh Kumar flagged gross violations in the policy and alleged "undue benefits" to liquor licensees. The policy was scrapped in September that year.

**MK/NET/0738**

**SHUKLA FSP-I 15.05.2024**

**REV. IMD - WEATHER**

India Meteorological Department IMD has forecast a fresh spell of heat wave to start over Northwest India from tomorrow including Rajasthan, Uttar Pradesh, Punjab and Haryana till the 18th of this month. More from our correspondant:

**[ VC - Adarsh / mail ]**

***The IMD added that hot and humid weather will prevail over coastal Maharashtra and Goa today, and over Gujarat till tomorrow. Meanwhile, the weather agency has predicted light to moderate rainfall with thunderstorm, lightning and squally winds over Maharashtra, Madhya Pradesh, Chhattisgarh, Odisha and Gujarat today. These conditions will also continue over West Bengal, Sikkim and Andaman and Nicobar Islands during the next 6 days. In North India, similar conditions will prevail over Tamil Nadu, Puducherry, Kerala, Karnataka, Andhra Pradesh and Telangana during next 6 days. The IMD said that maximum temperatures will rise by 2 to 4 degrees Celsius over Central India during next 4 days. No significant change is expected over rest of the country.***

**<><>ADARSH/0810**

**SHUKLA FSP-II 15.05.2024**

**SINGAPORE-NEW PM**

Singapore's deputy leader Lawrence Wong is set to be sworn in as the nation's fourth Prime Minister today. Fifty-one-old US-trained economist, Mr Wong will succeed 72-year-old Lee Hsien Loong, who stepped down after two decades at the helm. Lee's resignation marked the end of a family dynasty led by his father Lee Kuan Yew, Singapore's charismatic first leader who built the colonial trading outpost into a business-friendly, affluent country during 31 years in office. Wong, a civil servant turned politician, came to prominence while coordinating the successful fight against COVID-19 in the tiny nation of some six million people.Lee will stay on as a senior minister, a path taken by all former premiers. Since becoming an independent nation in 1965, Singapore has only had three Prime Ministers - all from the ruling People's Action Party.

**MK/NET/0832HRS**

**SHUKLA FSP-II 15.05.2024**

**NOBEL LAUREATE-ALICE MUNRO**

Canadian author Alice Munro and Nobel laureate passed away at her home in Ontario at the age of 92 on Monday. She wrote short stories for more than 60 years, often focusing on life in rural Canada. Sh was often compared to Russian writer Anton Chekhov for the insight and compassion found in her stories. Munro was recipient of the Nobel Prize for literature in 2013. The Nobel committee called Munro a "master of contemporary short story". Her first major break-through came in 1968, when her short story collection, Dance of The Happy Shades, about life in the suburbs of western Ontario, won Canada's highest literary honour, the Governor General's Award. It was the first of three Governor General's Awards she would win in her lifetime. In 2009, Munro won the Man Booker Prize International Prize for lifetime achievement. The judges said in a statement at the time that to read Alice Munro is to learn something every time that you never thought of before. Munro has published thirteen collections of stories as well as one novel, Lives of Girls and Women, and two volumes of Selected Stories.

Munro, the daughter of a fox farmer and a schoolteacher, was born in 1931 in Wingham, Ontario. Many of her stories are set in the area and chronicle the region's people, culture and the way of life. While pursuing higher education, Munro said she spent about half her time on academics and the other half writing. Munro said in an interview with the Guardian in 2013 that she had been writing personal stories all her life. Her last collection of stories, Dear Life, was published in 2012. It included a collection of partly-autobiographical stories.

**MK/NET/0915HRS**

**SHUKLA FSP-II 15.05.2024**

**MANIKA BATRA- RANKING**

India's ace women's table tennis player Manika Batra became the first Indian woman paddler to break into the top 25 of the world Women's singles rankings. She rose to her career-best ranking of 24, following her success in the Saudi Smash, last week. She also equalled G. Sathyan's five year old record for the highest rank achieved by an Indian in singles table tennis. Manika, the 2018 Commonwealth Games gold medallist in individual and team categories, jumped 15 spots following her run in Jeddah, where she reached the quarterfinals.

**CB/VISHNU/NET/0741**